# నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం మన పత్రిక

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline

NAMASTE TELANGANA

శుక్రవారం FRIDAY 17.11.2023 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14+4+16/12 Pages: 14+4+16/12 | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 142 ‖ వెల (Price) రూ.6.50 | చవితి


శుక్రవారం, సూర్యోదయం: 6-22, సూర్యాస్తమయం: 5-40. శ్రీ శోభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం శరద్ రుతువు కార్తిక మాసం శుక్ల పక్షం తిథి: చవితి పగలు 11-03 వరకు. నక్షత్రం: పూర్వాషాఢ రాత్రి 1-17. వర్జ్యం: ఉదయం 11-30 నుంచి పగలు 1-02 వరకు. రాహుకాలం: ఉదయం 10-36 నుంచి పగలు 12-00 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 8-37 నుంచి ఉదయం 9-23 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 12-23 నుంచి పగలు 1-08 వరకు. అమృతకాలం: రాత్రి 8-41 నుంచి రాత్రి 10-13 వరకు. నాగుల చవితి.

• నర్సాపూర్ నగారా






## గల్ఫ్ కార్మికులకూ బీమా

- కటాఫ్ డేట్ లేకుండా బీడీ కార్మికులకు పెన్షన్
- రైతుబంధు కావాలా? రాబందు కావాలా?
- ధరణిని తీసేస్తే వచ్చేది దళారుల రాజ్యమే
- బీఆర్‌ఎస్ చేసిన అభివృద్ధి కండ్లముందే ఉన్నది
- తప్పిదారి బీజేపీకి ఓటేస్తే మోరీలో వేసినట్టే
- రాయేదో, రత్నమేదో గుర్తించి ఓటెయ్యాలె
- ఆదిలాబాద్, బోథ్, డిచ్‌పల్లి, నర్సాపూర్ ప్రజాఆశీర్వాద సభల్లో సీఎం కేసీఆర్ › 2

# తెలంగాణ బలిదానాలకు మా బాధ్యత లేదు



## కొందరు చనిపోయారు.. అందుకు సారీ!

## భారీ ఉద్యమం వల్లే ఉమ్మడి ఏపీ ఏర్పాటైంది

- ఉద్యమాలంటే కొందరు పోతుంటారు.. ఏం చేస్తాం!
- అప్పటి మరణాలకు కేంద్ర ప్రభుత్వాన్ని తప్పుపట్టలేం
- నోటికొచ్చినట్టు మాట్లాడిన కాంగ్రెస్ నేత చిదంబరం
- మొక్కుబడి సారీతో అమరుల ఆత్మలకు అవమానం



- డిసెంబర్ 9 ప్రకటన నుంచి కేంద్రం వెనక్కి మళ్లిన తర్వాతే తెలంగాణలో బలిదానాలు
- అందుకు అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వంతోపాటు ప్రకటన చేసిన చిదంబరమూ కారణమే
- కేసీఆర్‌కు చరిత్ర తెల్వదంటూ అజ్ఞానాన్ని బయటపెట్టుకున్న కేంద్ర మాజీ మంత్రి
- తెలంగాణలో 1952 ఇడ్లీ సాంబార్ గోబ్యాక్ ఉద్యమం ఊసే తెల్వని తమిళ మేధావి
- రాష్ట్రం ఏర్పాటు పిల్లలాట కాదంటే.. 4 ఏండ్లలోనే ఉమ్మడి ఏపీ ఎట్లొచ్చింది? తెలంగాణకు 60 ఏండ్లు ఎందుకు పట్టింది?

హైదరాబాద్, నవంబర్ 16 (నమస్తే తెలంగాణ): తెలంగాణ ఉద్యమంలో జరిగిన బలిదానాలను కాంగ్రెస్ పార్టీ మరోసారి దారుణంగా అవమానించింది. సారీ అన్న ఒక్క మాటతో అమరుల ఆత్మలు ఘోషించేలా చేసింది. తెలంగాణ ఉద్యమంతో ఆటలాడిన నాటి కేంద్ర మంత్రి, కాంగ్రెస్ నేత పీ చిదంబరం.. మరోసారి తెలంగాణ అమరుల త్యాగాలను పూచికపుల్లలా తీసిపడేశారు. బలిదానాలకు కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించదని తేల్చి పడేశారు. ప్రజా ఉద్యమాల్లో ప్రజల మరణాలు సహజమని తేలిగ్గా చెప్పేశారు. గురువారం ఆయన హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడారు. 'ఆత్మహత్య అనేది దురదృష్టకర ఘటన. ప్రజా ఉద్యమంలో కొంతమంది ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. అందుకు సారీ. (some people lost their lives in the agitation.. we are sorry for that). కానీ ఆ ఆత్మహత్యలకు కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించదు' అని ప్రకటించారు. నిజానికి తెలంగాణ ఉద్యమంలో › 3వ పేజీలో

### ఇన్నేండ్లకు.. జస్ట్ 'సారీ'నా?

- బలిదానాలకు కాంగ్రెస్‌దే బాధ్యత
- వందలమందిని బలిగొని.. 'సారీ' అనేస్తే సరిపోతుందా?
- కాంగ్రెస్‌ను తెలంగాణ ప్రజలు ఎప్పటికీ క్షమించరు: కేటీఆర్ › 3

### హంతకుడి సంతాపంలా..

- చిదంబరం మాటలున్నాయి
- కాంగ్రెస్ మోసం వల్లే బలిదానాలు
- రాష్ట్ర ఆర్థికస్థితి తెల్వకుండానే తెలంగాణపై వ్యాఖ్యలా? › 3
- కేంద్ర మాజీమంత్రిపై హరీశ్ ఫైర్

### కేసీఆర్ దీక్షతోనే రాష్ట్ర ప్రకటన

- డిసెంబర్ 9 ప్రకటనపై యూటర్న్‌తోనే ఆత్మార్పణలు
- ఉద్యోగాల భర్తీపై మాట్లాడే అర్హత కాంగ్రెస్‌కు ఉందా? › 4
- చిదంబరం వ్యాఖ్యలను తిప్పికొట్టిన పొన్నాల లక్ష్మయ్య

Yయతీంద్ర Sసిద్ధరామయ్య Tట్యాక్స్

### కర్ణాటకలో 'సీఎం ట్యాక్స్'



- షాడో సీఎంగా సిద్ధరామయ్య కొడుకు!
- 'క్యాష్ ఫర్ ట్రాన్స్‌ఫర్' దందా బట్టబయలు
- అధికారుల బదిలీలపై తండ్రికి యతీంద్ర ఫోన్
- చెప్పినవాళ్లను బదిలీ చేయాలని హుకుం
- జాబితాలో వేరే పేర్లు ఎట్లొచ్చాయని ఆగ్రహం
- బదిలీకి 30 లక్షలు ముట్టినట్టు ఆరోపణలు
- కొడుకును సమర్థించిన సిద్ధరామయ్య

బెంగళూరు, నవంబర్ 16: అతని పేరు యతీంద్ర.. కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ముద్దుల తనయుడు.. ఆయన ఓ ఎమ్మెల్యే కాదు.. ఎంపీ కాదు.. ఏ స్థాయి ప్రజా ప్రతినిధి కూడా కాదు. కానీ కర్ణాటక ప్రభుత్వంలో చిన్న ఫైల్ కదలాలన్నా యతీంద్ర అనుమతి కావాలట. ఏ అధికారి ఎక్కడికి, ఎప్పుడు › 7వ పేజీలో






ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్‌లో

### నేడు పోలింగ్

- ఎంపీలో 230 స్థానాలకు ఒకే దశలో ఎన్నికలు
- రెండోవిడతతో ఛత్తీస్‌గఢ్‌లో ఎలక్షన్ పూర్తి › 7






## ఈసీ అనుమతిస్తే.. వారంలోపే రుణమాఫీ

- ఇప్పటికే 80 శాతం మంది రైతులకు వర్తింపు
- బీఆర్‌ఎస్ గెలిచిన వెంటనే రైతుబంధు 16 వేలు
- ధరణి వద్దన్నోడిని బంగాళాఖాతంలో కలపాలి › 3
- ప్రతిపక్షాలకు స్పష్టమైన ఎజెండా లేకే బూతులు
- సునీతాలక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి
- నర్సాపూర్ ప్రజా ఆశీర్వాద సభలో హరీశ్‌రావు



## 50 లక్షలతో పట్టుబడ్డ 'వివేక్' సిబ్బంది › 5

ఉప్పల్‌లో స్వాధీనం.. చెన్నూరుకు తరలిస్తున్నట్టు గుర్తింపు